BBC LEARNING ENGLISH

# How do I…

## How do I reply to invitations?

*This is not a word-for-word transcript*

**సౌమ్య**

హాయ్! 'How do I…' కార్యక్రమానికి స్వాగతం. నేను సౌమ్య. ఇదిగో నాతో పాటూ Sam కూడా ఉన్నారు.

**Sam**

Welcome, everybody! Hello.

**సౌమ్య**

ఇవాళ్టి ఎపిసోడ్‌లో మనల్ని ఎవరైనా దేనికైనా ఆహ్వానించినప్పుడు ఇంగ్లిష్‌లో ఎలా అంగీకారం తెలుపాలో నేర్చుకుందాం. సినిమాకి వస్తారా? అని ఆహ్వానించినప్పుడు ఇక్కడ కొందరు వివిధ పద్ధతుల్లో స్పందించారు. విందాం. మీకు పూర్తిగా అర్థం కాకపోయినా కంగారుపడకండి. నేను మీకు సహాయం చేస్తాను.

*Would you like to come to the cinema with us on Friday?*

- *I'd love to. Thank you!*
- *That sounds great!*
- *Amazing! I'd love that.*

**సౌమ్య**

విన్నారా? అందరూ కూడా చాలా ఉత్సాహంగా స్పందించారు. So, Sam ఈ అంశానికి సంబంధించిన భాషను ఒకసారి పరిశీలిద్దామా?

**Sam**

I'd love to!

**సౌమ్య**

Ha ha! Very clever! మీరొకటి గమనించారా? అన్ని వాక్యాల్లోనూ 'yes' అని వాడకుండా జవాబిచ్చారు. Let's hear one of the speakers again – what does he say instead of yes?

*That sounds great!*


© British Broadcasting Corporation 2018

**సౌమ్య**

Ok! So 'That sounds great' అంటే అది అలా బ్రహ్మాండంగా ఉంది! అని అర్థం ఇక్కడ 'great' కు బదులు ఇంకేపైనా విశేషణాలను కూడా వాడొచ్చు. కదా Sam?

**Sam**
Definitely! You can use 'that sounds good' or 'that sounds lovely' or 'that sounds wonderful' all with a very positive meaning. Now, let's practise the pronunciation! Repeat after me:

'That sounds great!'

Let's listen to two other people now. Do you notice anything similar about their answers?

*I'd love to. Thank you!*

*Amazing! I'd love that.*

**సౌమ్య**

గమనించారా? ఇద్దరూ కూడా 'I'd love' అని జవాబిచ్చారు. ఇక్కడ 'I', 'would' కలిపి I'd' అవుతుంది.

**Sam**
Yes! Can you also explain to our listeners what happens after 'love'?

**సౌమ్య**

Yes! 'I'd love to come' కు బదులు చిన్నగా 'I'd love అని చెప్పొచ్చు. ఎందుకంటే ప్రశ్నలోనే 'come' అనే క్రియను వాడారు కాబట్టి జవాబులో మళ్లీ ఆ క్రియను చేర్చకపోయినా ఫరవాలేదు.

**Sam**
…or you can say 'I'd love that!', which has the same meaning.

**సౌమ్య**

Yes! 'I'd love to', 'I'd love to come' and 'I'd love that'..వీటిల్లో ఏదైనా చెప్పొచ్చు.

**Sam**
Quick practice of pronunciation - repeat after me:
'I'd…'

'I'd love to!'

'I'd love to come!'

I'd love that!'

And shall we also explain what 'amazing' means?


© British Broadcasting Corporation 2018

**సౌమ్య**

'Amazing' అంటే అమోఘం, ఆశ్చర్యకరం అనే అర్థాలొస్తాయి. ఇందాక మనం చెప్పుకున్న విశేషణాలు 'lovely', 'wonderful' 'great' లాగే 'amazing' అని కూడా వాడొచ్చు.

**Sam**
Time to practise the pronunciation. Repeat after me:

'Amazing!'

'Lovely!'

'Wonderful!'

**సౌమ్య**

Thanks, Sam. ఆహ్వానానికి ఇంగ్లీష్‌లో అంగీకారం తెలుపడం ఎలాగో మీకు వచ్చేసింది. ఇప్పుడు కొంత సాధన చేద్దాం. మిమ్మల్ని ఎవరైనా వాళ్లింటికి డిన్నర్‌కు ఆహ్వానించారనుకోండి. మీరు 'love' అనే పదాన్ని ఉపయోగించి అంగీకారం తెలుపాలి. మూడు రకాలుగా చెప్పొచ్చు. ప్రయత్నించండి. తరువాత Sam కూడా చెబుతారు. విని, మీ జవాబులను సరిపోల్చుకోండి. చివర్లో 'thank you' చెప్పడం మర్చిపోకండి.

**Sam**
I'd love to. Thank you!

I'd love that. Thank you!

I'd love to come. Thank you!

**సౌమ్య**

Well done! ఇప్పుడు మిమ్మల్ని ఫుట్బాల్ ఆడడానికి ఆహ్వానించారు. ఇవాళ కార్యక్రమంలో మనం చర్చించుకున్న విశేషణాలను వాడి చెప్పండి. 'That sounds…' అని మొదలుపెట్టండి. తరువాత Sam చెప్పిన వాక్యాలతో సరిపోల్చుకోండి.

**Sam**
That sounds lovely!

That sounds great!

That sounds amazing!

**సౌమ్య**

Did you say the same? 'That sounds wonderful!' అని కూడా చెప్పొచ్చు.


© British Broadcasting Corporation 2018

**Sam**
Well done! I hope you get invited to do lots of fun things now!

**సౌమ్య**

Yes, then you can use what you've learned today! Bye!

**Sam**
Bye, everyone!


© British Broadcasting Corporation 2018